క్లుప్తంగా

మంత్రికి వినతి

జనగామ రూరల్: జనగామ మండలంలోని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ మేకల కళింగరాజు బుధవారం పర్వతగిరిలోని స్వగృహంలో మంత్రి దయాకర్ రావును కలిసి వినతి పత్రం అందజేశారు. అన్ని గ్రామాల్లో సీసీలకు సుమారుగా రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయాలని వినతిలో పేర్కొన్నారు.

భవన నిర్మాణానికి నిధులు మంజూరు



పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో నూతన కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని బుధవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆర్యవైశ్యసంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. కాగా, మంత్రి ఎర్రబెల్లి వెంటనే రూ. 10 లక్షలు మంజురు చేస్తున్నట్లు ప్రకటిచారు. పాలకుర్తి నియోజవకర్గ కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటుకు ఆర్యవైశ్య సంఘం కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరడంతో ఏకగ్రీవంగా కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా చారగోండ్ల సదానందం, కార్యదర్శిగా రాపాక విజయ్, కోశాధికారిగా మారం శ్రీనివాస్, పీఆర్‌ఓలుగా చారగోండ్ల శివ, గజ్జి సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా చారగోండ్ల ప్రసాద్, భోనగిరి కృష్ణమూర్తి, నంగునూరి రవీందర్, బిజ్జాల సోమన్న, సంయుక్త కార్యదర్శిగా తమ్మి రాంబాబుతోపాటు సలహాదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పేదల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్ భరోసా



కొడకండ్ల: పేదల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్ భరోసాగా నిలుస్తుందని డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం గుమ్ములబండతండాకు చెందిన గుగులోత్ దేవ్‌సింగ్‌కు మంజూరైన రూ.60 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఆయన అందజేశారు. మార్కెట్ చైర్మన్ రాము, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సింది రామోజీ, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మహిళ అధ్యక్షురాలు విజయమ్మ, రాజిరెడ్డి, సతీష్‌గౌడ్, వస్రాం, సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: సముద్రాలలో డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలో అవకతవకలు జరిగాయని, ఈవిషయమై తిరిగి విచారణ చేపట్టి అర్హులకు న్యాయం చేయాలని గ్రామానికి చెందిన పలువురు బుధవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యకు ఘన్‌పూర్‌లో వినతిపత్రం అందించారు. గుండె నర్సయ్య, గుండె ఎల్లయ్య, జి.ప్రమీల, ఎల్లమ్మ, మహేందర్ తదితరులు ఉన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న ఎస్సై నవీన్‌కుమార్, ఫౌండేషన్ ప్రతినిధులు

బచ్చన్నపేట: క్రీడలు మానసికోల్లాసానికి దోహదడుతాయని ఎస్సై నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మాపూర్‌లో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలో విజేత జట్లకు బహుమతులను ఆయన ప్రదానం చేశారు. మొదటి బహుమతి మద్దూరు జట్టు గెలుపొందగా రూ. 10 వేల నగదు, ట్రోఫీ, రెండో బహుమతి వీరన్నపేట జట్టుకు రూ.5వేల నగదు ట్రోఫీని అందించారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ నూకల నవ్యానర్సిరెడ్డి, ఉప సర్పంచ్ శివరాత్రి తిరుపతి, ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

వర్మికంపోస్ట్ ఎరువులతో భూమికి మేలు

తరిగొప్పుల: వర్మి కంపోస్ట్ ఎరువులతో భూమి సారవంతం పెరుగుతుందని లోడీ సాంఘిక సేవాసంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలశౌరి అన్నారు. లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ సహకారంతో ఫాదర్ డి.విజయపాల్‌రెడ్డి ఆదేశానుసారం మండల పరిధిలోని పలు గిరిజన తండాల్లో 200 వర్మి కంపోస్ట్ పిట్స్ కట్టించగా ప్రారంభించారు. సేంద్రియ ఎరువుల వాడకంతో పండించిన ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటామన్నారు. మండల కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ, ఫీల్డ్ స్టాఫ్ కనకం, రవీందర్, భూక్య బిచ్చ, ముడావత్ తిరుమల, పిల్లి రమేష్ పాల్గొన్నారు.

కొడకండ్ల: ర్యాలీలో పాల్గొన్న టీచర్లు, విద్యార్థులు



పాలకుర్తి: ఓటర్లకు సన్మానం..



తరిగొప్పుల: బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్



జఫర్‌గఢ్‌లో..



ఓటు హక్కు వజ్రాయుధం

జాతీయ ఓటరు దినోత్సవం జిల్లా వ్యాప్తంగా కళాశాలలు, పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ తీసి ఓటు హక్కుపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. పలువురు మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని పలుపాఠశాలల్లో మాక్ పోలింగ్ చేపట్టి కొత్త ఓటర్లు, సీనియర్ సిటిజన్లను సన్మానించారు. విద్యార్థులకు వ్యాస రచన, మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పాలకుర్తి టౌన్ ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్



దేవరుప్పులలో..



స్టేషన్‌ఘన్‌పూర్: మాక్ పోలింగ్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్



స్టేషన్‌ఘన్‌పూర్: ఏబీవీపీ ఆధ్వర్యంలో 200 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు



బచ్చన్నపేట: ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ వినయలత



లింగాలఘణపురంలో..

సంరక్షణ బాధ్యత వాచర్లదే

బచ్చన్నపేట: మండలంలోని వన నర్సరీల్లో ని మొక్కల సంరక్షణ ఆయా గ్రామాల వాచర్లదేనని మండల అభివృద్ధి అధికారి రఘురామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి పారిశుద్ధ్య, పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ పల్లె ప్రగతి పనులు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు.

విద్యుత్ వేళల్లో మార్పులతో రైతుల అయోమయం

లింగాలఘణపురం: వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్ వేళల్లో రెండు రోజులుగా మార్పులు జరగడంతో రైతులు అయోమయంలో పడుతున్నారు. సబ్‌స్టేషన్ ఆపరేటర్లకు మెసేజ్ ఎప్పుడు వస్తే అప్పుడే సరఫరా చేస్తున్నారు. అంతకు ముందు ప్రతి రోజు ఉదయం 4.30 నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు వచ్చేది. రెండు రోజులుగా ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటలకు పోతుంది. మళ్లీ రాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటలకు పోతుంది. ఈ విషయంపై ట్రాన్స్‌కో అధికారులను ప్రశ్నించగా రెండు రోజులు మాత్రమే తాత్కాలికంగా మార్పులు జరిగాయని చెబుతున్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

రఘునాథపల్లి: వరిలో మొగి పురుగు, కాండం తొలిచే పురుగు ఆశించడం జరిగిందని అలాగే వదిలేస్తే కంకి దశలో కూడా పంటకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కాకి శ్రీనివాస రెడ్డి రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని వ్యవసాయ క్షేత్రంలో పురుగు నివారణపై బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ పురుగు ఉధృతి వేసంగిలో ఎక్కువగా ఉంటుంది. పురుగు గింజలను ఆశించినపుడు అవి సరిగా పాలుపోసుకోక తెల్లకంకులుగా మారిపోతాయి. దీని నివారణకు సమగ్ర యాజమాన్యంలో భాగంగా కోత సమయంలో వరి దొబ్బులను నేల వరకు కోయాలి. లోతు దుక్కులు చేసుకోవాలి. నాటు వేసేటపుడు నారు కొనలను తుంచాలి. నారుమడి దశలో కిలో కార్బోఫిరాన్ గుళికలు వేసుకోవాలి. నాటుకున్న 10–15 రోజుల దశలో క్లోరోంత్రానిలిప్రోలు గుళికలు 4 కిలోలు వేసుకోవాలని సూచించారు..



అవగాహన కల్పిస్తున్న ఏఓ శ్రీనివాసరెడ్డి

దుప్పట్ల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్: లయన్స్‌క్లబ్ చార్టర్ సభ్యుడు పుట్ట హరికిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఘన్‌పూర్, శివునిపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, అన్నదానం కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, ఐత సంతోష్, కార్యదర్శులు మధుసూదన్, అనీల్, కోశాధికారులు విజయ్ చందర్, సురేందర్ పాల్గొన్నారు.

ఉపాధి కల్పించాలి

జఫర్‌గఢ్: గీతా కార్మికులందరికి ప్రభుత్వం ఉపాధి కల్పించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల్నే వెంకటమల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్థానిక ఎస్సై మాధవ్‌గౌడ్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం అవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్యగౌడ్, నర్సింగం, యాదగిరి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు

చిల్పూరు: పాఠశాలలో నిర్వహించే క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని బహుమతుల దాత, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. పల్లగుట్టలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కేతిరి నర్సిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీధర్, రత్నాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, జీడి ఆనందం, సంపత్‌రాజు, అశోక్‌పాల్, దుర్గాప్రసాద్, సంపత్‌రాజు, అనీల్, నాగరాజు, కృష్ణ, జీడి జాన్ తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న చైర్మన్ శ్రీధర్‌రావు

బడుగు బలహీన వర్గాల పక్షపాతి కాంగ్రెస్



మాట్లాడుతున్న డాక్టర్ కృష్ణ

స్టేషన్‌ఘన్‌పూర్: మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ నిరుపేదలు, బడుగు, బలహీన వర్గాల పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఎస్‌ఎస్‌కే ఆస్పత్రి, ఎస్‌ఎస్‌కే సొసైటీ చైర్మన్ డాక్టర్ బొల్లపల్లి కృష్ణ అన్నారు. డాక్టర్ కృష్ణ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బేతి జయపాల్‌రెడ్డిలతో కలిసి దాదాపు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఘన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి మా కుటుంబం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులే ఇప్పటికీ గ్రామాల్లో కనిపిస్తున్నాయన్నారు. తన వంతుగా ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బేతి జయపాల్‌రెడ్డి, నాయకులు చల్లా తిరుపతి, కొడవర్తి రవి, ఎల్లగౌడ్, సంపత్,తౌటి సునీల్, దయాకర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

బియ్యం అందజేత



బచ్చన్నపేట: బండనాగారంలో ఇటీవల మృతి చెందిన మానెపల్లి సాయమ్మ, మానెపల్లి యాదయ్య కుటుంబాలకు టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య పంపించిన బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి బుధవారం అందించారు. నాయకులు శ్రీనివాస్, స్వామి, రాజలింగం, భాస్కర్, దేవయ్య, యాదయ్య, సాయిబాబ, రాజేష్‌ఖన్నా, బలరాం ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న సర్పంచ్ రవీందర్

చిల్పూరు: గ్రామంలోని వార్డుల్లో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని సర్పంచ్ ఏదునూరి రవీందర్ తెలిపారు. మండలంలోని లింగంపల్లిలో బుధవారం ప్రజాసమస్యలు–వార్డుల పర్యటన పేరుతో 3వ వార్డులో ఉప సర్పంచ్ కంకటి రాజన్న, వార్డు సభ్యుడు రమతో కలిసి ఇంటింటా తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. వార్డు సభ్యులు రచ్చ కృష్ణవేణి, గాజుల రజిని, బాలరాజు, ఎల్లయ్య, రమ, రజిత, మంజుల, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, కారోబార్ నర్సింహులు, రజాక్, శోభ, ప్రభాకర్, వెకట్రాజు పాల్గొన్నారు.

'దళిత బంధు' ఇవ్వాలి

జనగామ రూరల్: ఎలాంటి ఉపాధి లేకుండా కూలీ పని చేసుకుంటు అవస్థలు పడుతున్న దళితులందికీ దళిత బంధు ఇవ్వాలని కేవీపీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ ఏఓ మన్సూరీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన దళితులకు దళిత బంధు ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు ఇచ్చి పథకాన్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. గ్రౌండ్ వర్క్ చేసి నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లలిత, శ్రావన్‌కుమార్, మల్లేష్, నాగరాజు, శ్రీనివాస్, శోభ, పవిత్ర పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న కేవీపీఎస్ నాయకులు

ఎస్సీ విద్యార్థులకు ఉచిత కోచింగ్

పాలకుర్తి టౌన్: మండలంలోని షెడ్యూల్ కులాల విద్యార్థులు గ్రూప్–2,3,4 ఉద్యోగాలకు స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ ఉచిత కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని పాలకుర్తి మండల షెడ్యూల్ కులాల వసతి గృహ సంక్షేమ అధికారి రాయబారపు అనిల్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు 3నెలలు జనగామ ఏబీవీ డిగ్రీ కాలేజీలో ఉచిత కోచింగ్ తోపాటు మధ్యాహ్న భోజనం కోసం రూ.75 అందజేయబడుతుందని, కోచింగ్ మొత్తం కాలనికి రూ.1500 విలువైన స్టడీ మెటీరియల్ అందజేస్తారన్నారు. ఆసక్తి గల షెడ్యూల్ కులాలకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 31 లోపు tsstudycircle.co.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎఫ్25 రూమ్‌లోని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

లక్ష్యంపై దృష్టిపెడితే విజయం

నర్మెట/తరిగొప్పుల/జనగామ రూరల్: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా లక్ష్యంపై దృష్టిపెట్టి అడుగులు వేస్తే విజయం తథ్యమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుముతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రతీ ఏటా ప్రత్యక్షంగా పాల్గొంటున్న కార్యక్రమానికి విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించడం తోపాటు ఈఏడాది ఏకంగా క్విజ్ కార్యక్రమాలకు 38 లక్షల మంది పేర్లు నమోదు చేసుకోవడం గమనార్హమని అన్నారు. జీవితంలోని ఆటుపోట్లను ఒక చాలెంజ్‌గా తీసుకోవాలని, నిరాశా నిస్పృలతో వెనకడుగు వేయరాదని అన్నారు. జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని చాయ్ అమ్మిన మోదీ నేడు మనదేశానికి ప్రధాని అయ్యాడని.. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు ధరావత్ రాజు, ఫరీదుల లింగరాజు, ఆవుల శ్రీనివాస్, నాయకులు బల్ల శ్రీనివాస్, సంపత్, నవీన్, ప్రయాగ నాగభూషణ శర్మ, అఫ్జల్, ప్రభాకర్, నరేష్, తిరుపతిరెడ్డి, రంజిత్ శ్రీనివాస్, అఫ్జల్ పాషా, ఏడెల్లి రాంనర్సింహారెడ్డి, ఎర్రవెల్లి ప్రతాప్, నవీన్‌కుమార్, మల్లేషం, రమేష్, కృష్ణ, కర్ణాకర్, హెచ్‌ఎం రామచందర్ పాల్గొన్నారు.



నర్మెట: విజేతలతో బేజాడి బీరప్ప

పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయుల నిరసన

జఫర్‌గఢ్: భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని రఘునాథ్‌పల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాషోపాధ్యాయ సంస్థ తెలంగాణ రాష్ట్ర బాధ్యుడులు మర్రిపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఉపాధ్యాయులు, పీఈటీలకు అప్‌గ్రేడ్ చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి నిలబెట్టుకోకపోవడం శోచనీయమన్నారు. హెచ్‌ఎం సదాశివరావు, ఉపాధ్యాయులు విద్యారాణి, వీరన్న, అనిత, అనుజరాణితోపాటు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

'దళితబంధు' పేరిట డబ్బు వసూలు

● బీజేపీ రాష్ట్ర నాయకుడు బి.సుభాష్

స్టేషన్‌ఘన్‌పూర్: దళితబంధు పథకం అవినీతి పరులకు అస్త్రంగా మారిందని, ఘన్‌పూర్ నియోజకవర్గంలో దళితబంధులో అర్హులుగా ఎంపిక చేయిస్తామంటూ స్థానిక ఎమ్మెల్యే అనుచరులు ఇష్టారాజ్యంగా లక్షలాది రూపాయల వసూలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ అన్నారు. డివిజన్ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో దళితబంధు విషయమై ఎమ్మెల్యే పేరిట ఒకొక్కరి వద్ద రూ.2లక్షలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం నియోజకవర్గానికి 400 స్కీమ్‌లు ఉండగా దాదాపు వెయ్యి మంది వద్ద వసూళ్లు చేశారన్నారు. నియోజకవర్గమే తన దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని చెప్పుకునే ఎమ్మెల్యే ఈ విషయమై ఎందుకు స్పందించడం లేదన్నారు. దళితబంధులో వసూలు చేసిన డబ్బులను తిరిగి ప్రజలకు అందించాలని, పేదలైన దళితులందరికీ బేషరతుగా దళితబంధు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కోకన్వీనర్ ఇనుగాల యుగేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు రడపాక ప్రదీప్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బొజ్జపల్లి సుభాష్

పోలీస్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం



సంతకాలు సేకరిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

పాలకుర్తి టౌన్: పోలీస్ నియామకాల్లో కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందని, రన్నింగ్‌లో క్వాలిఫై అయిన వారిని మెయిన్స్ పరీక్షకి అనుమతించాలని యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. తెలంగాణలో పోలీస్ నియామకాల్లో అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రకారం అందరికి 7 మార్కులు కలపాలని, 7 మార్కులు కలపగా అర్హత సాధించిన వారిని మెయిన్స్‌కు అనుమతించాలని డిమాండ్ చేశారు. నియజకవర్గ ప్రధాన కార్యదర్శి మహేష్‌గౌడ్, ఎంపీటీసీ జాకీర్, బార్గవ్, మహేందర్‌రెడ్డి, రమేష్‌నాయక్, అశోక్, గణేష్, శ్రీకాంత్, గడ్డం బాబు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం-కారు ఢీ.. ఒకరికి గాయాలు

చిల్పూరు: మండలంలోని నష్కల్ గ్రామ బస్ స్టేజీ సమీపంలోని జాతీయ రహదారిపై వేగంగా వస్తున్న కారు.. టీవీఎస్ ఎక్సెల్‌ను ఢీకొనడంతో బొమ్మినేని రాజిరెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్సై వినయ్‌కుమార్ కథనం ప్రకారం వివరాలు.. జఫర్‌గఢ్ మండలం రఘునాథపల్లెకు చెందిన రాజిరెడ్డి పెద్దపెండ్యాల నుంచి స్వగ్రామం వెళ్లేందుకు నష్కల్ సమీపంలో యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుంచి హనుమకొండకు వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో అతనికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

జనగామ రూరల్: ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి గాయాలైన 12 మంది గీతకార్మికులకు బుధవారం గీత కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం ఆదేశాల మేరకు రూ.15 వేల చొప్పున మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, జిల్లా అధ్యక్షుడు బాల్నె వెంకటమల్లయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: దర్దేపల్లిలో ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు గిరగాని యాదగిరిగౌడ్ మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి బుధవారం బీసీ సంక్షేమ శాఖ , గీత కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ. 25వేల ఆర్థిక సాయాన్ని బీసీ సంక్షేమ శాఖ అధికారి బి.రవీందర్, గౌడ జన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యెలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్ అందజేశారు. మూల వెంకటేశ్వర్లు, గిరిగాని సమ్మయ్య, కమ్మగాని పరమేశ్వర్, ఉప్పలయ్య, బండి సోమన్న, సోమ నారాయణ, దామోదర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



జనగామ రూరల్: చెక్కు అందజేస్తున్న రవీందర్, నాయకులు